బలగం TV
balagamtv100@gmail.com
రాజన్న సిరిసిల్ల | కరీంనగర్
జగిత్యాల | పెద్దపల్లి
BALAGAM TV DIGITAL NEWS PAPER
ప్రజలే మా బలగం.. నిజమే మా బలం..
గురువారం 29, ఫిబ్రవరి, 2024
www.balagamtv.com
పేజీలు 06

# గల్ఫ్ బాధిత కటుంబాలకు కేటీఆర్ భరోసా..



- దుబాయ్ జైలు నుంచి విడుదలైన జిల్లా గల్ఫ్ బాధితులకు కేటీఆర్ పరామర్శ
- పెద్దూర్ గల్ఫ్ బాధితుల ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి కేటీఆర్
- కేటీఆర్ ముందు బోరున విలపించిన బాధిత కుటుంబాలు
- కేటీఆర్ సాయం చేయకపోతే విడుదల కాకపోదుము..బాదితులు
- బాధిత కుటుంబాలను అండగా నిలబడుతా.. కేటీఆర్ హమీ
- గల్ఫ్ బాదితులకు హమీ ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం సాయం చేయాలి

2 లో




## ఆధ్యాత్మిక శోభతో ఘనంగా మహా శివరాత్రి జాతరనిర్వహించాలి

- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

3లో

## రోడ్డెక్కిన నేతన్నలు




## వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించాలి

సిరిసిల్లలోమహాధర్నా

3 లో

# గల్ఫ్ బాధిత కటుంబాలకు కేటీఆర్ భరోసా..









**బలగం టివి,రాజన్న సిరిసిల్ల:**
ఉన్న ఊరిలో ఉపాధీ కరువై.. పొట్ట చేత పట్టుకోని దుబాయ్ వలస వెళితే అక్కడ దురదుష్టం వెంటాడి.. చేయని నేరం మీద పడి.. ఓ హత్య కేసులో రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులతో పాటు జగిత్యాల జిల్లా వాసి ఇరుకున్నారు. దుబాయ్ జైల్లో 18 సంవత్సరాలు మగ్గారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో ఎట్టకేలాకు విడుదలయ్యారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పెద్దూరు లో గల్ఫ్ బాధిత కుటుంబాలను కేటీఆర్ పరామర్శించారు. 18 సంవత్సరాల అనంతరం విడుదలైన బాధితులు కేటీఆర్ ముందు బోరున విలపించారు. బాధిత కుటుంబాలు కేటీఆర్ మీద పడి రోదించారు. మీ సాయం ఎప్పుడు మరిచిపోలేమని, జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. కేటీఆర్ గల్ఫ్ బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఇక నుంచి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, మళ్లీ గల్ఫ్ బాట పట్టవద్దన్నారు. ఉన్న ఊళ్లోనే ఉపాదీ కల్పన దిశగా ఏర్పాట్లు చేస్తానన్నారు. గల్ఫ్ జైలు నుంచి 5 గురు విడుదల కావాల్సి ఉండగా 4గురు అయ్యారని, చందుర్తి మండల కేంద్రానికి చెందిన నాంపల్లి వెంకటి విడుదల కావాల్సి ఉందన్నారు. వెంకటి కూడా నెల రోజుల్లో విడులయ్యే అవకాశాలు ఉన్నయన్నారు. ఈ ఐదు కుటుంబాలను తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి తీసుకువస్తానని పేర్కొన్నారు. తెలంగాణా నుంచి గల్ఫ్ వెళ్లె వారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. నకిలి ఏజెంట్ల మోసాలకు బలికావద్దని, తెలంగాణా లోనే చాలా ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఒకవేళ వెళ్లిన టెక్నికల్ వర్క్ మీద వెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిందని.. అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దుబాయ్ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు విడుదల కు కేంద్ర ప్రభుత్వం కూడా సపోర్టు చేసిందని, లాయర్ అనురాధ, దుబాయ్ లో స్థిరపడ్డ రాధారపు సత్యం, జువ్వాడి శ్రీనివాస్ రావు, అరబ్ లాయర్లు, మంద భీంరెడ్డి, నారాయణ స్వామి, సిరిసిల్ల పాత్రికేయులు తవుటు నాగభూషణం, బాలు కాయితి కూడా చాలా సపోర్టు చేశారన్నారు. వీరి సహకారంతోనే తాను బ్లడ్ మని కట్టి.. వీరి విడుదల కోసం ప్రయత్నించి విజయం సాధించమన్నారు. 25 ఏండ్లు జీవిత ఖైదు పడితే 7 ఏండ్ల ముందు దుబాయ్ ప్రభుత్వం క్షమాభిక్షా సాధించి.. తెలంగాణా వాసులను స్వగ్రామాలకు తీసుకురావడం జరిగిందన్నారు. గల్ఫ్ లో పలు జైళ్లలో మగ్గుతున్న వారి విడుదల కోసం కూడా తాము ప్రయత్నాలు చేస్తామన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా వాసులు విడుదల కోసం ప్రత్యేక్షంగా, పరోక్షంగా సాయపడ్డవారందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ థాంక్స్ చెప్పారు.





# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభం నుండి రక్షించాలి

- కార్మికులకు , ఆసాములకు ఉపాధి కల్పించాలి.
- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

**బలగం టివి,సిరిసిల్ల:**

నేతన్నలకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని, గతంలో పెండింగ్ ఉన్న బతుకమ్మ చీరల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నేతన్నలు మానవహారం నిర్వహించి, ధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు , మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ హాజరై మాట్లాడుతూ

బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సిరిసిల్లలో నేడు వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి కొరుకుపోయి వస్త్ర పరిశ్రమ మూతపడ డంతో ఉపాధి లేక కార్మికులు రోడ్డున పడ్డారని, గత ప్రభుత్వం బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేయించింది కానీ వాటికి సంబంధించిన బకాయిలను , కార్మికుల యారన్ సబ్సిడీ బకాయిలను చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టెస్కోకి చెల్లించాల్సిన 482 కోట్ల రూపాయలను చెల్లించకపోవడం, దీనికి తోడు జనవరిలో ఇవ్వవలసిన బతుకమ్మ చీరల ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాల ఉత్పత్తికి ఆర్డర్స్ ఇవ్వకపోవడం వలన వస్త్ర పరిశ్రమ యాజమాన్యం పవర్ లూమ్స్ ని మూసివేయడంతో ఉపాధి లేక కార్మికులు దిక్కుతోచని స్థితిలో నెట్టబడ్డారని అన్నారు. గత ప్రభుత్వంలో పవర్లూమ్ కార్మికుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కొనసాగించిన పథకాలను అమలు చేయాలని సిరిసిల్లలో పవర్లూమ్ కార్మికులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే పార్లమెంట్ సభ్యులు అటు అసెంబ్లీలో ఇటు పార్లమెంటులో లేదా ప్రజా క్షేత్రంలో స్పందించకపోవడం ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం, కార్మికులకు అండగా నిలవకపోవడం సిగ్గుచేటని అన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న హక్కులను చట్టాలను కాలరాస్తున్నదని. జాతీయ టెక్స్టైల్ బోర్డు ని రద్దు చేయడం మహాత్మా గాంధీ బునకర్ బీమా యోజన. ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం. హౌస్ కం వర్క్ షెడ్ వంటి తదితర పథకాలను రద్దుచేసి కార్మికుల బతుకులపై ఉక్కు పాదాన్ని మోపిందని ఇంత జరుగుతున్న బిజెపి ఎంపీ బండి సంజయ్ తన నియోజకవర్గం పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలపై టెక్స్టైల్ పార్కు అభివృద్ధి కై పార్లమెంటులో ఒక్కసారైనా నోరు మెదపలేదని అన్నారు. బిజెపికి మత రాజకీయాలు తప్ప కార్మికులకు ప్రజలకు నష్టం జరగకుండా అభివృద్ధి చేసే ఆలోచన లేదని సిరిసిల్లలో కార్మికులకు నిరంతరం అండగా ఉంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా జెండా కార్మికులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించి విజయాలను సాధించిన చరిత్ర సిఐటియ కు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల సంక్షోభ నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముశం రమేష్ , సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , ఆసాముల సంఘం అధ్యక్షులు సిరిసిల్ల రవి , కార్యదర్శి చేరాల అశోక్ , సహాయ కార్యదర్శి మండల రాజు, సిపిఎం జిల్లా నాయకులు జవ్వాజి విమల , సూరం పద్మ ,సిఐటియు జిల్లా నాయకులు మోర అజయ్ , అన్నల్దాస్ గణేష్ , వార్పిన్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం , గౌరవ అధ్యక్షులు ఉడుత రవి , వైపని యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్ , ఆడెపు సంపత్ , ఒగ్గు గణేష్ , సిఐటియు జిల్లా నాయకులు నక్క దేవదాస్ , గుండు రమేష్ , గోవిందు లక్ష్మణ్ , బెజిగం సురేష్ , కంది మల్లేశం , గడ్డం రాజశేఖర్ , గోనె పరశురాములు , కనకయ్య , పోచమల్లు , సదానందం , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీఏ ఏజెంట్ల వాట్సప్ గ్రూపు ఖాళీ..





- ఆర్టీఏ మాముళ్ల ముచ్చట చర్చించిన వాట్సప్ గ్రూపు పై విచారణ
- గ్రూపులో 45 మంది ఆర్టీఏ ఏజెంట్లకు 20 మంది ఎగ్జిట్
- విత్ అవుట్ డీఎల్ లను రద్దు చేసిన అధికారులు..?
- ఇదే విషయాన్ని మళ్లీ గ్రూపులో పోస్టు చేసిన ఆర్టీఏ ఏజెంట్
- రవాణాశాఖ ఆఫీస్ లోకి ఏజెంట్ల నో ఎంట్రీకి అధికారుల నిర్ణయం

**బలగం టివి,సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణాశాఖ అధికారుల మాముళ్ల పెంపు వాట్సప్ చాటింగ్ పై జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఎలాంటి టెస్టులు లేకుండా.. డ్రైవింగ్ లైసెన్స్ లు జారీ చేసేందుకు ఆర్టీఏ అధికారులు అదనపు డబ్బులను ఫిక్స్ చేస్తూ.. సిరిసిల్ల ఆర్టీఏ ఏజెంట్ల వాట్సప్ గ్రూపులో పోస్టు చేయడం.. అది లీక్ కావడం ఆ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి వెళ్లడంతో సిరిసిల్ల రవాణశాఖ అధికారుల పనితీరుపై విచారణ ప్రారంభం అయ్యింది. నూతనంగా వచ్చిన అధికారుల రాకతోనే అదనపు వసూళ్ల పెంపు పై రాజన్నసిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశం అయ్యింది. ఈ విషయాన్ని బలగం టివి బహిర్గతం చేయడంతో.. సిరిసిల్ల రవాణాశాఖ లో ఏం జరుగుతుంది అనే అంశంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, ఇంటలీజెన్స్ అధికారులు సైతం విచారణ జరిపారు. ఈ వాట్సప్ గ్రూపు ఎవరు క్రియేట్ చేశారు.. ఆర్టీఏ ఏజెంట్ల దగ్గర నుంచి ఎవరు మాముళ్లు వసూలు చేసుకుపోయి ఆర్టీఏ అధికారులకు అప్పగిస్తరు.. అనే అంశాలపై విచారణ జరిగినట్లు సమాచారం.

**వాట్సప్ గ్రూపు ఖాళీ, వితౌట్ డీఎస్ లు రద్దు**

రాజన్నసిరిసిల్ల జిల్లా ఆర్టీఏ ఏజెంట్ల వాట్సప్ గ్రూపు ఖాళీ అవుతుంది. ఈ వాట్సప్ గ్రూపులో అధికారులు విచారణ చేపట్టడంతో సూమారు 18 మంది ఆర్టీఏ ఏజెంట్లు ఎగ్జిట్ అయ్యారు. డ్రైవింగ్ టెస్టులు లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయడం సిరిసిల్ల ఆర్టీఏ అధికారులు నిలిపివేసినట్లు పేర్కొనడంతో ఈ విషయాన్ని మళ్లీ ఇదే వాట్సప్ గ్రూపులో పోస్టు చేశారు. వితౌట్ డీఎల్ లేవు గ్రూపు సభ్యులు గమనించగలరు అంటు ఓ ఆర్టీఏ ఏజెంట్ పోస్టు చేశారు. సిరిసిల్ల ఆర్టీఏ అధికారుల అదనపు వసూళ్ల పెంపు విషయం వాట్సప్ గ్రూపులో చాట్ వైరల్ కావడం, పత్రికల్లో రావడంతో ఆర్టీఏ ఏజెంట్లను సిరిసిల్ల రవాణాశాఖ కార్యాలయంలోకి రానివ్వవద్దని, నిబంధనల ప్రకారమే లైసెన్స్ లు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఆఫీసులో మధ్య వర్తిత్వం వహిస్తూ.. అధికారులు పేరు చెప్పి కొంత మంది వాహనదారుల నుంచి వేలది రూపాయాలు దండుకుంటున్నట్లు సమాచారం. సిరిసిల్ల రవాణశాఖ లో అక్రమ వసూళ్లు రద్దు చేసి వాహనదారుల జేబులకు చిల్లులు పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






# ఘనంగా మహా శివరాత్రి జాతర నిర్వహించాలి

## రాష్ట్ర బీసీ & రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**బలగం టివి, సిరిసిల్ల**

మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో రాష్ట్ర బీసీ&రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ ఆది శ్రీనివాస్ కలెక్టర్ అనురాగ్ జయంతి లతో కలిసి మంత్రి పోన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను మంత్రి శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అన్నారు.

వేములవాడ ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా స్వామి వారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు.మహాశివరాత్రి జాతర సందర్భంగా మార్చి 7 నుంచి మార్చి 9 వరకు వేములవాడకు ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉందందున అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని అన్నారు.వేములవాడలో ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, రోడ్ల పక్కన ఉన్న బావుల కు ఫెన్సింగ్ లు ఏర్పాటు చేయాలనిఅధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని అన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని మహాభారతం శివపురాణం మొదలగు భక్తి పర్యంతమైన కార్యక్రమాలు జరిగేలా చూడాలని, జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.

మహాశివరాత్రి జాతర సందర్భంగా గతంలో అందించే ప్రత్యేక పాసులను పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నామని, వాటి స్థానంలో ప్రత్యేక దర్శనానికి రూ.300 టికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జాతర అనంతరం వేములవాడ శైవ క్షేత్రాన్ని శ్రీశైలం తరహాలో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వేములవాడలో సైతం బ్రేక్ దర్శనం, అభిషేకం కుంకుమ పూజలు నిర్వహించేందుకు ప్రత్యేక ఆలయం, ఆలయంలో అందించే ప్రతి సేవకు సంబంధించిన వివరాలు ఆన్ లైన్ లో పొందుపర్చడం వంటివి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

దాతల సహాయంతో అందుబాటులో ఉన్న స్థలంలో భక్తుల కోసం 500 గదులతో అతిథి గృహలను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాలని, దాతల కు కల్పించే సదుపాయాల అంశంలో వేములవాడ ఆలయ కమిటీ శ్రీశైలం ,తిరుపతి లో అవలంబించే విధానాలను ఇక్కడ అవలంబించాలని అన్నారు.ప్రస్తుతం వేములవాడలో ఉన్న అన్నదాన సత్రం, అక్కడ ఉన్న సిబ్బంది తదితర వివరాలతో నివేదిక తయారు చేయాలని, భవిష్యత్తులో భక్తుల సహాయంతో వేములవాడ లో సైతం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకునే భక్తులకు ప్రతిరోజు అన్నదానం చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను కట్టుదిట్టంగా పని చేసే విజయవంతంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే విధంగా వేములవాడ పట్టణాన్ని సన్నద్ధం చేయాలని అన్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత దుర్వాసన ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జాతర సమయంలో కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మంత్రి మరియు ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆలయంలో భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా క్యూలైన్ని ర్వహించాలని, భక్తులతో సిబ్బంది ఎక్కడ దురుసుగా ప్రవర్తించవద్దని, చాలా సహనంతో విధులు నిర్వహించాలని అన్నారు.

వేములవాడ ఆలయం ప్రధాన అర్చకులు భీమ శంకర శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. మార్చ్ 7 రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుందని, మార్చి 8 తెల్లవారుజామున 12 గంటల నుంచి 2.30 గంటల వరకు పుర జనులకు సర్వదర్శనం, తెల్లవారుజామున 2.30 గంటల నుంచి ఉదయం 3.30 గంటల వరకు ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40 గంటల వరకు మంగళ వాయిద్యంలో ప్రదర్శన, ఉదయం 3.40 నుంచి 4.30 గంటల వరకు సుప్రభాతం సేవ మరియు ఆలయ శుద్ధి, ఉదయం 4.30 నుంచి 6 గంటల వరకు ప్రాతకాల పూజ/అనువంశిక అర్చకుల దర్శనం ఉంటుందని తెలిపారు. మహాశివరాత్రి మార్చి 8 ఉదయం 8:30కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు శివదీక్ష స్వాముల దర్శనం, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహా లింగార్చన (స్వామివారి కల్యాణ మండపంలో) అనువంశిక బ్రాహ్మణోత్తముల దర్శనం , రాత్రి 11.35 నిమిషాలకు లింగోద్భావ కాలం నందు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వాక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సమావేశం అనంతరం దేవాలయ ప్రాంగణం పరిసరాలు పరిశీలించి దైవదర్శనం చేసుకున్నారు.ఈ సమావేశంలో ఎస్పీ అఖీల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డి.ఎస్పి. నాగేంద్ర చారి, ఈ ఓ కృష్ణా ప్రసాద్ , ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.